శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త





## అర్జీదారులకు సంతృప్తి చెందేలా పరిష్కార మార్గం చూపాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్20, ప్రభాతవార్త** జగనన్నకి చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని శంకరన్ వీసీ హాలు నుంచి జగనన్నకు చెబుదాం, ఓడిఎఫ్ లక్ష్యాల సాధన, స్వమిత్ర పురోగతిపై ఎంపీడీవోలు, ఈఓపీఆర్డిలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని, లీకేజీలు లేకుండా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే సచివాలయాల్లో నీటిని తనిఖీ చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని ఉపయోగించి నీటిని తనిఖీ చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. స్వమిత్ర కార్యక్రమం అమలుపై ఈఓపిఆర్డిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తొలుత జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ఆర్జీల్లో మాడు, ఏడు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ప్రతి మంగళ, గురు వాలల్లో పంచాయతీ అధికారులు గ్రామాల్లో పర్యటించాలని, నీటి పైపుల లీకేజీ, చెత్త సేకరణ మొదలైన కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. స్వమిత్వ కార్యక్రమంలో భాగంగా 33గ్రామాల్లో ఫైనల్ ఆర్‌వోఆర్ పూర్తయిందని, ఈ గ్రామాల్లో కేవైసి పూర్తిచేయాలని సూచించారు. గ్రామాలోల క్లాప్ మిత్రల హాజరును క్రమం తప్పకుండా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, డిప్యూటి కలెక్టర్ మహేష్, ట్రైనీ డిపిఓ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల తనిఖీచేసిన డ్వామా పీడీ



**బిట్రగుంట, జూన్ 20 ప్రభాతవార్త** బోగోలు, విశ్వనాధరావుపేట గ్రామ సచివాలయలను మంగళవారం జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా సచివాలయాలలో జరుగుతున్న జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమంలో పాల్గొని సిబ్బందినుద్దేశించి మాట్లాడారు. గ్రామ వాలంటీర్లు ఈ నెల 24వ తేది నుండి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని జగనన్న సురక్ష యాప్‌లో నమోదు చేయాలన్నారు. జులై 1వ తేది నుండి మండల అధికారుల టీములు గ్రామ సచివాలయాలు సందర్శించి యాప్‌లో నమోదైన సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం సచివాలయంలో ఆధార్ కేంద్రంలో చిన్న పిల్లల ఆధార్‌ని నమోదు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. కావలి డిఎల్‌డివో కనకదుర్గా భవానీ మాట్లాడుతూ పుట్టిన తేది ధృవీకరణ పత్రాలు త్వరితగతిన అందజేసి చంటి బిడ్డల ఆధార్‌ను నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్‌బాషా, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## వసతిగృహాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జూన్ 20 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి వసతి గృహాలలో మెనూని పూర్తిగా మార్చి వేసిందనిఅన్ని సౌకర్యాలు విద్యార్థినులకు వసతిగృహాలలో లభ్యమౌతున్నాయని ఈ సేవలను విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా బిసి సంక్షేమశాఖాధికారి వై.వెంకటయ్య తెలిపారు. కోవూరు బిసి బాలికల వసతిగృహ సముదాయాన్ని మంగళవారం రాత్రి ఆయన ఆఖస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటికే ఈ వసతిగృహంలో 70 మంది దాకా విద్యార్థులున్నారని ఈ విద్యా సంవత్సరం నుండి మారిన మెనుని అమలు చేస్తున్నామని అన్నారు.

సంక్షేమాధికారులు వసతిగృహ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకొని ఆరోగ్య కరమైన వాతావరణంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సంగం వసతి గృహంలో ఈ విద్యాసంవత్సరంలో తమ విద్యార్థిని 583 మార్కులు సాధించిందని ఇందుకు ఆ సంక్షేమాధికారిణి మల్లేశ్వరీని ప్రత్యేక అభినందించినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా జిల్లాలోని అన్ని వసతిగృహ సంక్షేమాధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని నూరు శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సంక్షేమాధికారిణి నాగభూషణమ్మ ఉన్నారు.

## 23నుండి స్పోర్ట్స్‌స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపికలు

**నెల్లూరు, జూన్20 ప్రభాతవార్త-విద్య** డాక్టర్ వైఎస్ఆర్ కడపజిల్లా పుట్లంపల్లి స్పోర్ట్స్ స్కూల్‌లో 4,5 తరగతుల్లో చేరగోరు విద్యార్థులు మండస్థాయి ఎంపికల్లో ఎంపికైన వారికి ఈనెల 23,24 తేదీల్లో నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జిల్లా సాధయి ఎంపికలను నిర్వహించనున్నామని జిల్లా క్రీడాప్రాధికారసంస్థ చీఫ్ కోచ్ ఆర్‌కె.యతిరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి 29,30 లేదీల్లో గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ రాష్ట్రస్థాయి ఎంపికల్లో పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయి ఎంపికల్లో పాల్గొనేవారు 23 ఉదయానికి స్టేడియం చేరుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9390448732,7780590551కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

## బయో ఎనర్జీ ప్లాంట్ల శంకుస్థాపనకు ఏర్పాట్ల పరిశీలన



**వెంకటాచలం జూన్ 20 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా వర్చువల్‌గా బయో ఎనర్జీ ప్లాంటు, క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లుకు వర్చువల్ ద్వారా సర్వేపల్లిలో గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాన చేయనున్నారు. ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఆర్డీవో మలోల, కంపెనీ ప్రతినిదులతో కలిసి మంగళవారం సర్వేపల్లిలోని క్రిబ్కో ఎనర్జీ కంపెనీ వద్ద ఏర్పాట్లును పరిశీలించారు. నిరంతరం విద్యుత్, ఇంటర్నెట్ కనెక్షన్ సౌండ్ సిస్టం, స్క్రీన్స్ శిలాఫలకు ఏర్పాట్లు చేయాలని కంపెనీ ప్రతినిదులకు సూచించారు. ఈ కంపెనీల వలన కాలుష్యం ఉండదని కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ వివరించారు. ఈ ప్లాంట్లు దాన్యం ఆదారంగా పని చేస్తాయని నూకలు, తడిసిన దాన్యం జొన్నలను ముడి పదార్థాలుగా వినియోగిస్తామని వాటి నుండి బయో ఇథనాల్ ఉత్పత్తి అవుతుందని రాబోయే రోజుల్లో వాహనాలకు ఇందనంగా వినియోగించవచ్చునన్ని దీని నుండి వచ్చే పిప్పి ద్వారా పశుదాణా తయారు చేస్తారని ఈ పరిశ్రమల వలన కాలుష్యం ఉండదని అదికారులు కలెక్టర్‌కు వివరించారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా అదికారులు కంపెనీ ప్రతినిదులు కలిసి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్థానిక పార్లమెంట్ సభ్యులు, ప్రజా ప్రతినిదులు హాజరువుతారని తెలిపారు. ఈకార్యక్రములో క్రిబ్కో మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, విశ్వసముద్ర ప్రవేట్ లిమిడెట్ కంపెనీ ప్రతినిది హేమేంద్రనాయడు, పోర్టు పిఆర్ఓ వేణుగోపాల్, తహశీల్దార్ కృష్ణ ఎంపీడివో వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ చట్టాన్ని ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలు శిక్ష



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త** లింగనిర్ధారణ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడేళ్ల జైలు శిక్ష, పది వేల రూపాయలు జరిమానా విధిస్తున్నట్లు కావలి ఆర్డీవో శీనానాయక్ హెచ్చరికలు చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం పిసి, పిఎన్‌డిటి చట్టం అమలు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్‌తో పాటు డిప్యూటీ డియంహెచ్‌వో డాక్టర్ బ్రిజిత, మున్సిపల్ కమిషనర్ కిరణ్, కావలి ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాస్, సిడిపివో శారద, లోక్‌సత్తా మాలకొండారెడ్డి, ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు శివ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. మన భారతీయ సమాజంలో బాలబాలికల లింగ నిష్పత్తి ఈనాడు ఎంతో నిస్పృహకు గురిచేస్తుందన్నారు. పురుష సంతాన ప్రాధాన్యత, ఆడ పిల్లల పట్ల వివక్షత, మూఢ నమ్మకాల వంటి వివిధ సామాజిక కారణాల దృష్ట్యా కడుపులో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలిస్తే గర్భస్రావాలు చేయించుకోవడం విపరీతంగా పెరిగిందన్నారు. ఈ చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం 0-6 సంవత్సరాల బాలబాలికల లింగ నిష్పత్తిని పెంచేందుకు 1994లో ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేసిందన్నారు. ఈ చట్టం ద్వారా లింగనిర్ధారిత, ఆడ శిశు భ్రూణహత్యలు నిరోధించడం జరుగుతుందన్నారు. లేబరేటరీలు, వైద్యశాలలో లింగ నిర్ధారణ చేయడం చట్టపరంగా నేరమన్నారు. నూతన వధూవరులకు, గర్భవతికి, అత్తమామలకు ఈ చట్టంపై అవగాహన కల్పించి ఆడపిల్లల సంరక్షణ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

## పోలీస్‌స్టేషన్‌లో యువకుడు ఆత్మహత్యాయత్నం

**సైదాపురం జూన్ 20 ప్రభాతవార్త** సైదాపురం పోలీస్‌స్టేషన్‌లో వంగపాటి ఆకాష్‌రామ్ అనే యువకుడు మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాలుపడ్డ సంఘటన చోటు చేసుకుంది. దీంతో అతనిని గూడూరులోని ఒ ప్రవేటు ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. తన కొడుకు ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కారణం పోలీసుల వేదింపులే అని ఆకాష్‌రాం తండ్రి అంకయ్య ఆరోపించారు. అయితే ప్రేమించిన అమ్మాయి ఎక్కడ దూరమౌతుందోనని మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. యువకుడు బాధితులు బంధువులు తెలిపిన వివరాల మేరకు రాపూరు మండలంలోని అక్కమాంబాపురం గ్రామానికి చెందిన ఆకాష్‌రాం నెల్లూరులోని ప్రవేటు కళాశాలలో చదివే క్రమంలో అదే ప్రాంతానికి చెందిన ఒ యువతిని ప్రేమించాడు. అప్పట్లో వారిద్దరు పెళ్లి చేసుకోవాలని బావించగా కులాలు వేరుకావడంతో పెద్దల సమక్షంలో నెల్లూరు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు. ఆయువతిని సైదాపురం మండలం గిద్దలూరు గ్రామానికి చెందిన మస్తాన్ అనే యువకుడికి ఇచ్చి పెళ్లి చేశారు. ఈనెల 16 వ తేదిన తన బార్య కనిపించడంలేదని ఆయువతి భర్త మస్తాన్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానంతో ఆకాష్‌రాంను విచారణ నిమిత్తం గత మూడు రోజుల నుండి పోలీస్‌స్టేషన్‌కు పోలీసులకు తీసుకొని వచ్చి విచారిస్తున్నట్లు వారు తెలిపారు. విచారణ నేపద్యంలో పోలీసులు కొట్టే దెబ్బలకు ఆకాష్‌రాం ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కొట్టడంతో పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వారు ఆరోపించారు. ఈవిషయమై ఎస్ఐ నాగబాబు ను వివరణకోరగా.. విచారణ నిమిత్తం ఆయువకుడ్ని తీసుకొని రావడం జరిగిందని అతనిపై ఎవరూ చేయి చేసుకోలేదని తెలిపారు.



## భారీ బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు



**జలదంకి, జూన్20, ప్రభాతవార్త:** జలదంకి మండలం చామదల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో వున్న ఆక్రమణలను మంగళవారం బారీ బందోమస్తు నడుమ అదికారుల పర్యవేక్షణలో తొలగించారు. ఆక్రమణదారుల అభ్యంతరాలు రోదనలను ఏమాత్రం కనికరించక ఈఎపిసోడ్‌ను విజయవంతం చేశారు. ఉదయం నుంచే మండల తహసిల్‌దార్ పద్మావతి, కావలి, జలదంకి, కలిగిరి, కొండాపురం, వింజమైరు ఎస్.ఐలు, బారీగ పోలీస్ సిబ్బంది మోహరించారు. అనంతరం ప్రొక్లయిన్‌లు, డ్రిల్లింగ్ మిషన్, ట్రాక్టర్లతో రంగంలోకి దిగారు. అప్పటికే అక్కడ సిద్ధంగావున్న టి.డి.పినేతలు మునగాల వెంకటేశ్వరరెడ్డి, తిరుమలరెడ్డి తదితర గ్రామస్తులు, బాదితలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒక్కసారిగ తమ ఆక్రోసాన్ని వెళ్ళకక్కారు. పేదల ఇళ్లు తొలగించి వారిని ఇబ్బందులకు గురిచేస్తారా ఇదిపద్ధతికాదు అదికార పార్టీనేత కనుసన్నల్లో ఈచర్యలకు దిగడం ఏమాత్రం సమంజసంకాదు దీనిని మేము ఒప్పుకోమని బీష్మించుకున్నారు. తహసిల్‌దార్, ఎస్.ఐ వీరేంద్రబాబు నచ్చజెప్పే ప్రయత్నంచేశారు. అయినప్పటికి వారు వినకపోవడంతో ఇకలాబంలేదని కాలనీ ఇళ్ళకు మూడడుగు దూరంవదలి పెన్సింగ్ వేయండని ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఒక్కసారిగ మార్కింగ్ చేసిన బౌండరీ వద్ద డ్రిల్లింగ్ చేయడం రాళ్ళుపాతడం వంటివిచేసి పెన్సింగ్ వేశారు. అందేకాకుండ నిర్మించివున్న బాత్‌రూమ్ పందిటి చిన్నమ్మ పూరిగుడెసెను తొలగించారు. గడ్డివాములకు మాత్రం మూడురోజుల గడువు ఇచ్చారు అప్పటిలోగ తొలగించకపోతే మేమే తొలగింపచేస్తామని కరాఖండిగ తెలిపారు. పాఠశాల ముందుబాగంలో వున్న గుడిసెవాసుకుకూడా నాలుగురోజులలో ఖాళీచేసి ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేదంటే జగనన్న లేఅవ్‌ట్‌లోకి వెళ్ళాలని ఆదేశించారు. ఈతొలగింపు ప్రక్రియను కావలి ఆర్.డి.ఒ శీనానాయక్ ప్రత్యేకంగ పర్యవేక్షించారు. కావలి సి.ఐ ఎం.డి ఫిరోజ్ కూడా బందోబస్తును పరిశీలించారు.

## విద్యుత్ ఉద్యోగులందరు అంకితభావంతో పనిచేస్తే సంస్థ అభివృద్ధి




**కావలి, జూన్ 20 ప్రభాతవార్త** విద్యుత్ ఉద్యోగులందరు కలిసికట్టుగా అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేస్తే విద్యుత్ సంస్థ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్‌రావు తెలిపారు. కావలి పట్టణంలోని విట్స్ కళాశాలలో కావలి డివిజన్ విద్యుత్ అధికారులకు మంగళవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. డిస్కమ్ పరిధిలో డివిజన్ లెవల్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. కావలిలో ఇది 8వ డివిజన్ సమావేశమని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సత్వర సేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సంస్థ మనది అని ప్రతి ఉద్యోగి అనుకున్న నాడే సంస్థ మనుగడ సాగిస్తుందన్నారు. 30 రోజుల్లో వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేయాలన్నారు. అలాకాని పక్షంలో సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు గైకొనడం జరుగుతుందని ఆయన హెచ్చరికలు చేశారు. అన్నం పెట్టే రైతులను ప్రతి అధికారి, సిబ్బంది విధిగా గౌరవించాలన్నారు. విద్యుత్ సంస్థ మీద గౌరవం, నమ్మకం రైతులు కలిగించేలా విద్యుత్ అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. రైతులతో ఎవరైనా దురుసుగా ప్రవర్తించారన్న సమాచారం అందితే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులకు సత్వర సేవలందించడంపై క్షేత్ర స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం, అవినీతి చూపించు అధికారులు, సిబ్బందిపై నిఘా వుందన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు వుంటాయన్నారు. ప్రతి అధికారి, సిబ్బంది వారికి నిర్దేశించిన హెడ్‌క్వార్టర్‌లోనే కాపురం వుండాలన్నారు. అప్పుడే ప్రజలకు మంచిసేవలందించవచ్చునన్నారు. అలా వుండని వారికి హెచ్‌ఆర్ఎ ఇవ్వవద్దని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో నియంత్రికల వైఫల్యాలు ఎక్కువుగా వున్నాయన్నారు. వాటిని తగ్గించుకోవాలన్నారు. పేరుకు పోయిన విద్యుత్ బకాయిలపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. వసూళ్ళపై మరింత శ్రద్ద పెట్టాలని ఆదేశించారు. వినియోగదారులు ఫోన్ చేసినప్పుడు వారి సమస్యను ఓపికగా వినాలన్నారు. తగిన న్యాయం చేయాలన్నారు. వినియోగదారులను కార్యాలయాల చుట్టు పదేపదే తిప్పుకోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలకు విద్యుత్ సర్వీసు మీటర్లను వెంటనే విడుదల చేయాలన్నారు. అడిషినల్ లోడ్లను గుర్తించాలని, విద్యుత్ చౌర్యం జరుగుతుంటే వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. 33 కెవి లైన్, 11కెవి లైన్‌లను నిరంతరం పెట్రోలింగ్ చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు.

**కొత్తగా వంద ఉపకేంద్రాల నిర్మాణాలు...**

డిస్కమ్ పరిధిలో ఇప్పటికి దాదాపు కొత్తగా వంద ఉపకేంద్రాల నిర్మాణాలు జరుగుతున్నాయని మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్‌రావు తెలిపారు. ఒక్కొక్క ఉపకేంద్రానికి 3 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాలంచెల్లిన స్తంభాలు, వదులు తీగలు సరిచేసేందుకు 20 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి డిస్కమ్ పరిధిలో 80 వేల వ్యవసాయ కనెక్షన్లు అందించామన్నారు. విద్యుత్ అంతరాయాలు రాకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఎక్కడైనా లోవోల్టేజి సమస్య వుంటే వెంటనే గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రతిపాదనలు పంపాలన్నారు. చీఫ్ మేనేజర్లు కె.గురవయ్య, కె.ఆర్.ఎస్.ధర్మజ్ఞాని, నెల్లూరు సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్, బెనర్జీ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక కార్యాచరణ



**ఆత్మకూరు, జూన్20ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరిష్కరించేలా అందరం కృషి చేద్దామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ ఎస్.కరుణకుమారి , నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని రెవెన్యూ అధికారులను ప్రతి ఇంటికి వెళ్ళి జాబితాలను సిద్ధం చేసి అందించాలన్నారు. తయారైన జాబితాలతో ప్రతి సమస్యను పరిష్కరించేలా షెడ్యూల్ తయారు చేసి ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ని సంగం, ఏఎస్‌పేట, చేజర్ల మండల కేంద్రాల్లో బస్టాండ్ నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణ చేయాలని ఆయా మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని ఎంజిఆర్ ఫౌండేషన్ సొంత నిధులతో నిర్మించిన మున్సిపల్ బస్టాండ్‌ను 23న ప్రారంభిస్తారని ఈకార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఆకన కోరారు.

## రిజర్వాయర్ పరిశీలించిన జుడిషయల్ అధికారి

**బుచ్చి జూన్ 20 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కనిగిరి రిజర్వాయర్‌ను లోకాయుక్త జుడిషియల్ అధికారి గంగరాజు ఆదర్వంలో ఇరిగేషన్,రెవిన్యూ, అధికారులతో కలిసి పరిశీలించారు. కనిగిరి రిజర్వాయర్ పరిధిలోని సర్వేనెంబర్ 920లో అక్రమంగా గ్రావిల్ తరలిస్తున్నారని ఐవి రమణారెడ్డి అనే వ్యక్తి లోకాయుక్తలో పిటిషన్ వేయడంతో అధికారులు విచారణ చేపట్టారు. రెవిన్యూ,ఇరిగేషన్ అదికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 920 సర్వేనెంబర్‌కు సంబంధించి పలు రికార్డులు పరిశీలించారు. 920 సర్వే నెంబర్‌లో జరిగిన అక్రమ గ్రావిలపై ఉన్నతాధికారులుకు నివేదిక సమరిస్తామని లోకాయుక్త జుడిషియల్ అధికారి గంగరాజు తెలిపారు.ఈకార్యక్రమంలోఆయన వెంట తహసిల్దారు సుధీర్‌బాబు,ఇరిగేషన్ డిఇ మదు,ఎస్‌ఐ వీరప్రతాప్, పలువురు రెవిన్యూ,ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రంలో చంద్రబాబునాయుడుని గెలిపిస్తే ప్రజల భవిష్యత్‌కు భద్రత




**కావలి, జూన్ 20 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని గద్దెనెక్కిస్తే రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు తగినంత భద్రత వుంటుందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 1వ వార్డు మద్దూరుపాడులో టిడిపి పార్టీ ప్రతిష్టాకరంగా చేపట్టిన 'భవిష్యత్‌కు గ్యారంటీ' కార్యక్రమాన్ని మంగళవారం మాలేపాటి ప్రారంభించారు. మద్దూరుపాడులో టిడిపి నేతలు, కార్యకర్తలతో శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో మాలేపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్‌కు గ్యారంటీ కరపత్రాలను స్వామి వారి పాదాల వద్ద వుంచి పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ భవిష్యత్ గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజల జీవన ప్రమాణాలు మార్చే విధంగా చంద్రబాబునాయుడు ప్రజా పథకాలను అమలు చేస్తారన్నారు. అంతేకాకుండా చంద్రబాబునాయుడుని గెలిపిస్తే భవిష్యత్‌కు ఎలాంటి డోకా వుండదని మాలేపాటి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు.రాష్ట్ర భవిష్యత్ కోసం నిద్రాహారాలను సైతం లెక్కచేయకుండా టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర,గుత్తికొండ కిషోర్‌బాబు, పోతుగంటి శ్రీకాంత్,మంచాల ప్రసాద్, ద్రోణాదుల వెంకట్రావు, మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, టిడిపి నేతలు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు. ఆంజనేయస్వామి ఆలయంలో మాలేపాటిని పూజారి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

## జలదంకిలో ఈదురుగాలులతో కూడిన వర్షం



**జలదంకి,జూన్20ప్రభాతవార్త:** జలదంకి మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన బారీవర్షం కురిసింది.ఉదయంనుంచి సాయంత్రంవరకు బానుడు అల్లాడించిన వేళ ఒక్కసారిగ మబ్బులు కమ్మి ఉరుములు మెరుపులతో వాన ప్రారంభమై దాదాపు గంటపాటు కురిసింది.దీంతో ఒక్కసారిగ వాతావరణం మారిపోయింది.ప్రచంఎండలకు బెంబేలెత్తిన జనం హమ్మయ్య అంటు సేదదీరారు.ఈచల్లదనం ఇకనుంచి ఇలానే వుండాలని అందరు ఆకాంక్షిస్తున్నారు.వ్యవసాయ పనులకుకూడా అనుకూలంగ వుంటుందని రైతులంటున్నారు.ఋతుపవనాల ప్రభావంతో ఈవానలని అంచనావేస్తున్నారు.గాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.అక్కడక్కడా చెట్లు నేలకొరిగాయి.కొన్ని పల్లేలో వడగండ్లుకూడా పడినట్లు ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.మొత్తంమీద ఈవాన ఎంతో మేలుచేసినట్లయింది.

## రెవెన్యూ సదస్సులో సమస్యల పరిష్కారం



**వరికుంటపాడు,జూన్20,ప్రభాతవార్త:** రెవెన్యూ సదస్సులద్వారా రైతాంగ సమస్యలు పరిష్కారమవుతాయని తహసిల్‌దార్ కార్యాలయ జూనియర్ సహాయకురాలురమాదేవి అన్నారు.మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామంలో మంగళవారం నిర్వహించారు.ఈసదస్సులో ఆమె రైతులవద్దనుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు,స్తానిక వైకాపా నేత మాగంటి శ్రీనివాసులు, వి.ఆర్.ఒ కేశవమూర్తి వి.ఆర్.ఎలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లేఅవుట్‌ను పరిశీలించిన డి.ఎల్.డి.ఒ



**వరికుంటపాడు,జూన్20,ప్రభాతవార్త:** తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో ఉన్నటువంటి జగనన్న లేఅవుట్లను కందుకూరు డివిజన్ డి.ఎల్.డి.ఒ పద్మజ మంగళవారంపరిశీలించారు.లబ్దిదారులతో ఆమె మాట్లాడుతు త్వరితగతిన గృహనిర్మాణాలు చేపట్టాలని పొదుపుసంఘాలద్వారా 35వేలరూపాయలను బ్యాంకులనుండి ఋణం ఇవ్వడంజరుగుతుందని అలాగే గృహనిర్మాణశాఖ ద్వారా 1.80వేల రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఇ ఎఫ్రా యిమ్,వి.ఆర్.ఒ కంచుపాటి మనోహర్,సర్వేయర్ పవన్,వర్క్ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్,వెల్ఫేర్ అసిస్టెంట్ నారాయణ,గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధరఖాస్తు రిజిస్టర్ చేసి సమస్యపై పరిష్కారం చూపాలి




**నెల్లూరు కార్పొరేషన్,జూన్20,ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వివిధ రెవెన్యూ సమస్యలపై గ్రామసభలో వచ్చే ప్రతి ధరఖాస్తు రిజిస్టర్ చేసి నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించేలా శ్రద్ధ వహించాలని కలెక్టర్ హరినారాయణన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారు లు, తహసీల్దార్లతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న రిసర్వే అమలు తీరు,పురోగతి ,మ్యుటేష న్,స్పంద న,జగనన్నకు చెబుదాం కార్యక్రమంద్వారా వచ్చే అర్జీల పరిష్కార పురోగతి,చుక్కల భూములు,అసైన్మెంట్ భూముల ప్రతిపాదనలు తదితర రెవెన్యూ అంశాలపై మండలాల వారీగా సమీక్షించి పలు సూచనలు,సలహాలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ధరఖాస్తును రిజిస్టర్‌ను సత్వరం పరిశీలించి నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించి ప్రజలకు సత్వరం న్యాయం జరిగేలా రెవెన్యూ అధికారులు దృష్టి సారించాల న్నారు .భూసమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చేప డుతున్న రీసర్వే ఎంతో ఉపయోగకరమని, భూమి మీద ఉన్న వాస్తవాలకు అద్దం పట్టేలా రీసర్వేలో భూ రికార్డులను తీర్చిదిద్దా లన్నారు.రీసర్వే సేవలు ప్రజలకు త్వరితగతిన అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఆ సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్లోని ఎస్‌ఆర్ శంకరన్ హాల్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్,ఏఓ షఫీ మాలిక్,కలెక్టరేట్ సిబ్బంది,ఆర్‌డిఓ కార్యాలయాల నుండి జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక,కావలి ,ఆత్మకూరు,నెల్లూరు,ఆర్‌డిఓలు శీనానయక్,కరుణాకుమారి,మండలాల నుండి తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షను విజయవంతం చేయండి

**వరికుంటపాడు,జూన్29,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కందుకూరు డివిజన్‌డి.ఎల్.డి.ఒ పద్మజ,మండల పరిషత్ ఈధ్యక్షురాలు గవదకట్ల వెంకటలక్ష్మమ్మలు అన్నారు.మంగళవారం స్తానిక ఎం.పి.డి.ఒ కార్యా లయంలో పంచాయతి కార్యదర్శులు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లతో జగనన్న సురక్ష కార్యక్రమం విధివాధానాలు చేపట్టాల్సిన సర్వేలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ప్రతి గ్రామంవెళ్ళి వారియొక్క సమస్యలను తెలుసుకోవ డంతోపాటు పరిష్కరించడంకోసమే జగనన్న సురక్ష చేపడుతున్నట్లు ఎం.పి.పి వెంకటలక్ష్మమ్మ తెలి పారు.ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ విజయభా స్కర్‌రావు,ఇ.ఒ.ఆర్.డి సురేష్‌బాబు కార్యాలయ జూ నియర్ సహాయకులు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**ముత్తుకూరు,జూన్20,ప్రభాతవార్త** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజెరావు పిలుపునిచ్చారు.మంగళవారం ఉదయం ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి ఆయన ముఖ్య అతిధులుగా విచ్చేసి రక్తదాన శిబిరాన్ని సిఓఒ సంజయ్ కొత్త,అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మతో కలిసిప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరొకరు ప్రాణాలు దాతలుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. రక్తం చాలా విలువైనదని,సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి సంవత్సరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎంతోమంది రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారని వారికి మనం రక్తం దానం చేయడం వల్ల ప్రాణదాతలుగా మిలుగుతామన్నారు.ఈ కార్యక్రమంలో సిఓఒ సంజయ్‌కొత్త,గణేష్‌శర్మ,కార్పొరేట్ ఆఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్ ,మనీష్‌దావే,వేణుగోపాల్‌రెడ్డి,విజయ్‌మజ్జి,సిహెచ్ శ్రీనివాస్,గంగా సతీష్,గుడివాడ శ్రీకాంత్,సెక్యూరిటీ డిజీఓఎం మనోహర్,జయ లాల్,బా బు,రాజే ష్రం జన్, రామకృష్ణ,రెడ్‌క్రాస్ ప్రతినిధులు మధుసూధన్,భాస్కర్,మస్తానయ్య,సాయిరాం పోర్టులోని వివిధ విభాగాల హెచ్వోడీలు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



# వరుస దొంగతనాలు పాల్పడుతున్న ఘరానా దొంగల అరెస్టు



**ముత్తుకూరు,జూన్20,ప్రభాతవార్త** వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగలు అరెస్టు చేసినట్లు రూరల్ డిఎస్పీ ఆంజనేయరెడ్డి అన్నారు.మంగళవారం ముత్తుకూరు పోలీస్‌స్టేషన్లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్తులైన మీదురు సునీల్‌తోపాటు సురేష్ అనే యువకుడు వద్ద నుంచి 15లక్షల విలువచేసే 27అరసవాలు బంగారంతో పాటు రెండు కేజీలు వెండి,ఒక త్రిచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.పాత నేరస్తుడు సునీల్‌కు చిత్తూరు,కడప,ప్రకాశం జిల్లాలో దాదాపు 45కేసులు ఉన్నాయని,జైలు శిక్ష అనుభవించిన తర్వాత మళ్లీ వరుసగా టౌన్‌లో ఇటీవల పలు ఇళ్లలో రాత్రి దొంగతనాలు జరగడంతో నెల్లూరుజిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ డి.హిమావతి,క్రైమ్ అడిషనల్ ఎస్పీ విఆర్‌పి ప్రసాద్ పర్యవేక్షణలో కృష్ణపట్నం సర్కిల్ సిఐ వేమారెడ్డి ముత్తుకూరు ఎస్‌ఐ శివకృష్ణారెడ్డి సిబ్బంది ప్రత్యేక బృందంగా కలిసి ఈ ఇద్దరు పాత నేరస్తులను మండల కేంద్రంలోని మల్లూరు సెంటర్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.ఎస్పై శివకృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కేసు చేదించిన సిబ్బందులైన హైడ్ కానిస్టేబుల్ పెంచలయ్య, సుధాకర్ శ్రీనివాసులు,కానిస్టేబుల్ వెంకటరమణ, వెంకటేశ్వర్లు,నాగార్జున సుమన్,పెంచలయ్య,డిఎస్పీ రివార్డులు అందజేశారు.

## వైభవంగా షిర్డిసాయిబాబా గ్రామోత్సవం

**సంగం జూన్ 20 ప్రభాతవార్త** సంగం మం డలం వెంగారెడ్డి పాళెం గ్రామంలోని శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో 4 వవార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారిని అ త్యంత సుందరంగా అలంకరించి ట్రాక్టర్‌లో ఊరేగించారు.గ్రామ ప్రజలు స్వామి వారిని ద ర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా ఆనం ప్రసాద్‌రెడ్డి వ్యవహారించారు.



## ఓబులాయపల్లి వద్ద కారు బోల్తా పడి మహిళ మృతి



**రాపూరు,జూన్20ప్రభాతవార్త** రాపూరు మండలంలోని ఓబులాయపల్లి గ్రామం వద్ద సోమవారం ఆర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడి ఒక మహిళ మృతి చెందింది. ఇందుకు సంబందించి రాపూరు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. నిజామాబాద్ కుచెందిన ఒక కుటుంబం కారులో పెళ్ళి బట్టలు కోనేందుకు కంచికి వెల్లి తిరిగి నిజామాబాద్‌కు వెలుతున్న క్రమంలో ఆకస్మాత్తుగాకుక్క ఆడ్డు రావడంతో కుక్కను తప్పించపోయి కారు పక్కనే వున్న గోతిలో పడిపోయింది. సమాచారం అందుకున్న రాపూరు పోలీసులు108 సిబ్బంది సంఘటనా స్ధలానికి చేరుకోని కారు డోర్ తోలగించి క్షతగాత్రూలను బయటకు తీయగా కారులో వున్న కొల్లూరు భూలక్ష్మీ(43),అక్కడికక్కడే మృతి చెందింది. పెల్లి కూతూరు తల్లి కందూరు రవణమ్మ, పెల్లి కూతూరు రవళీ,సోదరుడు సునీల్‌కుమార్ వారి బందువులు కోల్లూరు రాజ్యలక్ష్మీ,కోల్లూరు మహిమా చౌదరికి తీవ్రగాయాలు కావడంతో రాపూరు సిహెచ్‌సిలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు తలిరంచారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐరంగనాధ్ గౌడ్ తెలిపారు.

# బాలికల గురుకుల పాఠశాల వద్ద బందెలదొడ్డి నిర్మాణం ఆపాలి

**ఉలవపాడు,జూన్20,ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎస్టీ బాలికల గురుకు పాఠశాలను అనుకొని నిర్మిస్తున్న బందెల దొడ్డి నిర్మాణం పనులు ఆపాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య డిమాండ్ చేశారు.యానాదుల సంక్షేమ సంఘం బృందం మంగళవారం ఈ ప్రాంతంలో పర్యటించింది.గురుకుల పాఠశాల వద్ద బందెలదొడ్డి నిర్మిస్తే విద్యార్థులు వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉందన్నారు.నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నిర్మాణ పనులను ఆపకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య,జిల్లా ఛైర్మన్ రాపూరి కృష్ణయ్య,మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష,ఆర్గనైజింగ్ సెక్రటరీస్ పుత్తూరు శ్రీనివాసరావు,చేవూరు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# రాపూరు సిహెచ్‌సిలో చిన్నారులకు ఆరోగ్య పరిక్షలు

రాపూరు,జూన్20ప్రభాతవార్త రాపూరు మండలంలోని వేపినాపి పిహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో మం గళవారం అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరిక్షల ను నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది పిల్లలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. వారిలో పౌష్టికాహార లోపం వున్న వారిని గుర్తించి వారిని ఎన్‌ఆర్సీ సెంటర్‌కు మరికోంత మందిని డైస్ సెంటర్‌కివైద్యులు రేపర్ చేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు సిహెచ్‌సి సూపరిడెంట్ డాక్టర్ సరస్వతి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రాజ కుమార్,వేపినాపి వైద్యులు డాక్టర్ సూర్య ధర్మేంద్ర, సిహెచ్‌ఓ నజీమూన్నీసా, ఐసిడిఎస్ సిడి పిఓ సునంద, సూపర్‌వైజర్‌లు శ్రీదేవి,శారద ,సౌజన్య, లక్ష్మీ,ఫాతిమా,ధనమ్మ,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశాలు,తదితరులున్నారు.



## కౌలు రైతులకు త్వరితగతిన గుర్తింపు కార్డులను మంజూరు చేయాలి



**బిట్రగుంట, జూన్ 20 ప్రభాతవార్త** బోగోలు మండలంలో కౌలు రైతులకు గ్రామ రెవెన్యూ అధికారులు త్వరితగతిన గుర్తింపు కార్డులు అందజేయాలని మండల డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై రెవెన్యూ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. కౌలు సాగు చేసుకునే రైతు వద్ద నుండి ఆయన ఫోటో, ఆధార్‌కార్డు, సాగు విస్తీర్ణం విఆర్వోలు నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖాధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ కౌలు రైతులకు ఈ గుర్తింపు కార్డు వల్ల ఈపంట నమోదు, పంట విక్రయానికి, రైతు భరోసాకు అర్హత లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయకుమారి, విఆర్వోలు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త** : సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం తగదని, బాధ్యతగా వారికి అప్పగించిన విధులను సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న సచివాలయం-2ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక చొరవ తీసుకోవడమే కాకుండా వచ్చిన అర్జీలను ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. 24 నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ప్రతి ఇంట్లో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు, సర్టిఫికేట్లు యుద్ధప్రాతిపదికన అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి చందన, ఉద్యోగులు ఉన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** బడి ఈడు కలిగిన పిల్లలందరూ బడిలో ఉండేలా సంబంధిత గ్రామాల్లోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోవూరు మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రోజువారీ హాజరు వాతాన్ని ఘననీయంగా పెంచేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పంపిణీ చేసిన జగనన్న విద్యాకానుకలను సకాలంలో పంపిణీ చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలలో భోజనం చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు రాగి జావను నిర్దేశించిన వేళల్లో అందించేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా కోవూరు మండలంలోని అన్ని పాఠశాలలకు నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 చెంచులక్ష్మమ్మ, గుమ్మల దిబ్బ, వేగూరు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు ప్రత్యేక వైద్య శిబిరం





**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థి యొక్క బరువు, ఎత్తు, ఎదుగుదల లేని పిల్లలను తప్పక గుర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఐసీడీఎస్, మహిళా పోలీస్, ఆరోగ్య సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో మొత్తం 185 మంది పిల్లలను వివిధ లోపాలు ఉన్నాయని ఈ బృందం గుర్తించారు. వారందరికీ మంగళవారం కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవిబాబు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఎస్. సురేష్‌బాబులు బరువు తక్కువ, ఎదుగుదల లేని పిల్లలను ప్రత్యేకంగా పరీక్షించి వైద్య సేవలను అందించి తగు మందులను కూడా వారికి అందజేశారు. వచ్చిన ఈ 185 మంది చిన్నారుల్లో 23 మందికి హైరిస్ పిల్లలుగా గుర్తించడం జరిగిందని, వారందరినీ నెల్లూరు ప్రధాన వైద్యశాలలోని న్యూట్రిషియన్ రిహాబిటేషన్ సెంటర్‌కు రెఫర్ చేయడం జరిగిందని డాక్టర్ రవిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీవో అరుణ, సూపర్‌వైజర్లు రాధిక, ప్రమీల, ప్రసన్నలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆయాలు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆషాడమాస మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## జగనన్న సురక్షపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 24వ తేది నుంచి ప్రారంభం కానున్న పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జగనన్న సురక్షపై వివిధ శాఖల అధికారులకు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ నెల 24వ తేది నుంచి వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులువారికి కేటాయించిన 50 కుటుంబాల్లో ఇంకా ఎవరికైనా అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందాలా.. ఇంకా ఎవరికైనా ఆదాయ , కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలినసై ఉందా.. అనే విషయాలపై పూర్తిగా కుటుంబాల వారీగా ఒక నివేదిక తయారు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. వచ్చిన వాటిని నిశితంగా పరిశీలించి జూలై 1వ తేది నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వీటిని అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, వివిధ శాఖల ఏఈలు జగదీష్, మాధవయ్య, రమేష్, మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, ఐసీడీఎస్, వైద్య, ఆరోగ్య, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల్లోని రైతులు, గ్రామస్తులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు గానీ, ప్రజలకు గానీ రెవెన్యూ పరమైన ఏ సమస్యలున్నా ఈ సదస్సులో వాటిని నివృతి చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ సదస్సు ఏర్పాటు యొక్క లక్ష్యాన్ని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు సుజాత, రమణయ్య, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తికి కాకర్ల ఆర్ధికసహాయం



**సీతారామపురం జూన్ 20 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని గుండుపల్లి పంచాయితీ ఎస్‌సి కాలనీ నందుఇటీవల లారీ యాక్సిడెంట్‌లో మామిడి సూర్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్నకాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ వెంటనే స్పందించి సీతారామపురం మండలంట్రస్టు ప్రతినిధుల ద్వారా ఆకుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయాలు ఆర్ధిసహాయం అందించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు కో ఆర్డినేటర్ సుమంత్, ట్రస్టు సభ్యులు తిరుపతయ్య, కన్నా, కరుణా, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త** పెంచిన విద్యుత్ చార్జీల్ని వెంటనే తగ్గించాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. కావలి సిపియం పార్టీ కార్యాలయంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐయంయల్ నాయకులు కె.లక్ష్మిరెడ్డి, సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ నేత కరవది భాస్కర్, సిపిఐ నేత కె.నరసింహారావు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు టి.మహేష్, సిఐటియు నేత వై.కృష్ణమోహన్, తదితరులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కనుసైగల్లో వైసిపి ప్రభుత్వం నడుస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కరెంటు చార్జీల పెంపు విధానాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడమే అందుకు నిదర్శనమన్నారు. కరెంటు చార్జీలు, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు అనేక రకాలుగా యూజర్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోపిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగాయన్నారు. వీటి ధాటికి తట్టుకోలేక ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గోడు పట్టించుకోవడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితులలో స్మార్ట్ మీటర్ల విధానం తీసుకొచ్చి ప్రజల నుండి వేలాది రూపాయలు రాబట్టి ఖజానా నింపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దుయ్యబట్టారు. పెంచిన చార్జీలు తగ్గించాలన్నారు. స్మార్ట్ మీటర్ల బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. వీటిని అమలు చేసేందుకు దశల వారీ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరికలు చేశారు. ప్రజలు ఈ పోరాటాల్లో పాల్గొని మద్దతు ఇవ్వాలన్నారు.

## పేద పిల్లల మధ్య డాక్టర్ బెజవాడ రవికుమార్ జన్మదిన వేడుకలు



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త** కావలి పట్టణంలో సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పేద పిల్లల మధ్య కావలి రవి నర్సింగ్ హోమ్ వైద్యులు, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్, వివిధ సంస్థల గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం జరిగాయి. సంస్థ సంరక్షణలో వున్న పిల్లలందరికి మంచి భోజనం అందజేశారు. తుఫాన్‌నగర్‌కు చెందిన దావులూరి రమణమ్మ వృద్ధ మహిళకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, విశ్వోదయ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, రెడ్‌క్రాస్ బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, యం.వి.యన్.ప్రసాదరావులు పాల్గొని డాక్టర్ బెజవాడకు పూలబొకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ ఆడంబరాలకు తావివ్వకుండా పేద పిల్లల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఆయన అందరికి ఆదర్శమన్నారు. పుట్టిన రోజును పురస్కరించుకొని పేద పిల్లల ఆకలి తీర్చడమే కాకుండా వృద్ధ మహిళకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేయడం ఆయన సేవా దాతృత్వాలకు దర్పణాలన్నారు. డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ బెజవాడ విజయ దంపతులు ఎంతో మంది పేదలకు, నిర్భాగ్యులకు వైద్యసేవలందించి అందరి మన్ననలు పొందారన్నారు. డాక్టర్ బెజవాడ నిత్యం ప్రజాసేవా కార్యక్రమాలలో పాల్గొంటూ అన్ని రంగాల్లో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారన్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## కావలి రెడ్‌క్రాస్ ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ రక్తదానం



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్టాఫ్ యూనియన్ రీజినల్ కార్యదర్శి సనత్‌కుమార్ మాట్లాడారు. ఆదివారం కావలిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి కొనసాగింపుగా చేపట్టిన ఈ శిబిరంలో 40 మంది రక్తదానం చేశారన్నారు. విట్స్ కళాశాల విద్యార్థులు, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, కరిష్మా ఫ్యాషన్ సిబ్బంది, ముంగమూరు యువకులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారన్నారు. కావలి పట్టణంలోని మూడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు సంయుక్తంగా ఆదివారం, మంగళవారాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో 161 మంది రక్తదానం చేశారన్నారు. తమ బ్యాంక్‌కు, ఖాతాదారులకు వున్న ఆత్మీయ బంధానికి ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి గిరిధర్, మెయిన్ బ్రాంచి కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, టౌన్ బ్రాంచి కార్యదర్శి సుమన, ట్రంకురోడ్డు బ్రాంచి కార్యదర్శి భువనేశ్వరి, జ్యోస్న, కళ్యాణి, ప్రసన్న, టి.శ్రీనివాస్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు హరినారపరెడ్డి, ప్రణీత్, భార్గవ్, శ్రీనివాస్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు లక్ష్యం



**వింజమూరు, జూన్20ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సు లక్ష్యం రెవెన్యూ సమస్యల పరిష్కారమేనని తహసిల్దార్ సి.హెచ్.రవీంద్రబాబు తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం కాని న్యాయమైన రెవెన్యూ సమస్యలను పరిష్కారానికి వేదిక ఈ సదస్సు అన్నారు. ఈసదస్సుకు వచ్చిన వినతులను "జగనన్నకు చెబుదాం " ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. సకాలంలో సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. అడంగల్‌లో పేరుమార్పు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, భూసర్వే హద్దులు, పొజిషన్ సర్టిఫికేట్లు తదితర రెవెన్యూకు సంబంధించి న సమస్యలను పరిష్కరిస్తారన్నారు. మండలంలో ని అన్ని సచివాలయాల పరిధిలో సదస్సులను పూర్తి చేశారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ ఎన్.సృజన, ఆర్ఐ శిరాజ్, సర్వేయర్ ఖాదర్‌హుసేన్, విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు , సచివాలయ సిబ్బంది , నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరు రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎంఇఒకు ఘన సన్మానం



**వింజమూరు, జూన్20ప్రభాతవార్త:**వింజమూరు ఎంఇఒగా పనిచేస్తూ బదిలీపై కరటంపాడు హైస్కూల్ హెచ్‌ఎంగా వెళుతున్న ఇ.మాలకొండరావ్ ను, నూతన ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించిన మధుసూ ధన్‌రావ్‌ను మంగళవారం వింజమూరులోని ప్రవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నేతాజీ వికాస్ కరస్పాండెంట్ కె.వి.రత్నం , వివేకానంద కళాశాల కరస్పాండెంట్ మద్దూరు గోపాల్‌రెడ్డి, శ్రీసరస్వతీ ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ పోలు అంకిరెడ్డి, రవి ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ ఇ.శ్రీనివాసులు మాట్లాడుతూ వింజమూరు ఎంఇఒగా మాలకొండరావ్ తన విధులను నిర్వహించి, వివాదరహితుడిగా మంచి పేరుతెచ్చుకొని మండలంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అన్ని విధాల కృషి చేస్తూ, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయుల హృదయాల్లో ఉత్తమ అధికారిగా ముద్ర వేసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన చంద్రబాబుతోనే సాధ్యం



**నెల్లూరు జూన్ 20, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలంటే అది ఒక్క నారా.చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని చిన్నబజారు, గర్శివీధి, జెండా వీధి ప్రజలకు టీడీపీ మేనిఫెస్టోపై అవగాహన, ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ మొదటి విడత మేనిఫెస్టోను ఇంటింటికి పాదయాత్రగా వివరించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో రాజధాని లేని ఆంధ్రాగా మార్చేసిన చేతకానిదద్దమ్మ జగన్‌మోహన్‌రెడ్డన్నారు. ఆయన అధికారం చేపట్టినప్పటిన నాటి నుండి నేటికి దాదాపు రూ.10లక్షల కోట్లు ధనాన్ని కొల్లగొట్టి ప్రజలపై ఆభారాన్ని మోపిన ఘనుడు జగనన్నాడు. జగన్ పాలనలో ఆత్మహత్యలు, హత్యలు, అత్యాచారాలు, రౌడీయిజం, దోపిడీలు, భూకబ్జాలు సర్వసాధారణమైయ్యాయని ఆరోపించాడు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశాడని సుబ్బారావు విమర్శించాడు. చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోతోనే జగన్‌కి భయం పట్టుకుందన్నారు. 2024లో చంద్రబాబునాయుడుని సీఎం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ గణేష్‌కుమార్, ఏ.చంద్ర, కేసీ.భాస్కర్, ఏ.చెంగయ్య, సిద్ధకళాచారి, ఎం.వెంకటరమణయ్య, కే.రాజ, పి.రమేష్, సీ.వెంకటేశ్వర్లు, ఎం.స్వామి, సుదా, హరి, మునికుమార్, గోవర్ధన్, చిన్నసాయిద, వి.చంద్ర, రెహమాన్, ఆనంద్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బరువు తక్కువ పిల్లలకు వైద్యపరిక్షలు



**చేజర్ల, జూన్20ప్రభాతవార్త:** మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న బరువు తక్కువ చిన్నారులకు మంగళవారం చిత్తలూరు, చేజర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో చిన్నపిల్లల వైద్యనిపుణులచే ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోని బరువు తక్కువ ఉన్న పిల్లలను వైద్యపరిక్షల నిమిత్తం వారి సర్వీసు పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు పంపారు. పొదలకూరు సిహెచ్‌సి చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మల్లిఖార్జున చిన్నారులకు వైద్యపరిక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. చిత్తలూరు పిహెచ్‌సి నుంచి బరువుతక్కువగా ఉన్న ఇద్దరు పిల్లలను నెల్లూరులోని ఎన్‌ఆర్‌సికి రెఫర్‌చేసినట్లు డాక్టర్‌లు తెలిపారు. చిన్నతనంలోనే వారికందించాల్సిన అన్ని పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అందించాలని , చిన్నతనంలో ఆరోగ్యంగా ఉంటే శరీరంలోని అన్ని అవయవాలు వృద్ధి చెందుతాయని తద్వారా చిన్నారి ఆరోగ్యకరంగా ఉండేందుకు వీలుంటుందన్నారు. ఈకార్యక్రమంలో చిత్తలూరుకు చెందిన డాక్టర్ ఇ.నవీన్‌రెడ్డి, డాక్టర్ ఎం.జ్యోతి, డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, చేజర్ల పిహెచ్‌సి పరిధిలో డాక్టర్ ఎం.ప్రమీలారాజకుమారి, సి.హెచ్.ఒ చంద్రయ్య, పిహెచ్‌ఎన్ రమణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ వి.సుప్రజ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొనా న్నరు.

## బిట్రగుంట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్‌గా మురళీధర్



**బిట్రగుంట, జూన్ 20 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్‌గా మంగళవారం డి.ఎస్.మురళీధర్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొమ్మనపూడి రైల్వే స్టేషన్ నుండి బిట్రగుంటకు బదిలీపై వచ్చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు సౌకర్యాలతో కల్పించడంతో పాటు ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించి విధి నిర్వహణలో అందరు అంకితభావంతో పనిచేసేలా చూస్తానని తెలిపారు.

## ఎనెల్‌లో హెల్త్‌కార్డులను ప్రారంభించిన ఆదాల




**నెల్లూరు జూన్ 20, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఎనెల్ ఆసుపత్రిలో ప్రివిలైజ్ హెల్త్‌కార్డులను నెల్లూరు పార్లమెంటు సభ్యుడు ఆదాల.ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. మంగళవారం ఆ ఆసుపత్రిలో ఆదాల.ప్రభాకర్‌రెడ్డి ప్రిలిలైజ్ హెల్త్‌కార్డుల ఎనెల్ ఆసుపత్రి చైర్మన్ కె.దశరథ నాగేంద్రప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ కే.నాగేంద్రప్రసాద్‌లతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదాల.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎనెల్ ఆసుపత్రి యాజమాన్యం ప్రజలకు ఈ హెల్త్‌కార్డులను అందచేయడం మంచి పరిణామమన్నారు. దేశంలో డిల్లీ, ముంబయి, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, చెన్నై లాంటి మహానగరాలకే ఇటువంటి హెల్త్‌కార్డులు పరిమితమయ్యాయని, ఇప్పుడు నెల్లూరులో ఎనెల్ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురావడం సంతోషమన్నారు. ఈ కార్డు ద్వారా కన్సల్టేషన్ రుసుము లేకుండా ఏడాదికి నాలుగుసార్లు ఉచితమని, రక్తపరీక్షలకు ఏడాది పొడవునా 20శాతం రాయితీయే కాకుండా ఏడాదిలో అన్ని వైద్య విభాగాల్లో కూడా రాయితీని అందించి, ఇలాంటి అవకాశాన్ని కల్పిస్తున్న ఎనెల్ యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ కార్డు అవసరమైన వారు ఎనెల్ హాస్పిటల్‌లో వారిని సంప్రదిస్తే రూ.1000లు చెల్లిస్తే ప్రివిలైజ్ హెల్త్‌కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతో కుటుంబ యజమానితోపాటు, మరో ముగ్గురు కుటుంబసభ్యులకు రాయితీ పొందే సౌకర్యం ఉంటుందని ఆదాల.ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆదాలను చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి.రంగారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిళ్ళ.గౌరి, 21వ డివిజను ఇన్‌చార్జ్ మొయిళ్ళ.సురేష్‌రెడ్డి, ఆ ఆసుపత్రి సెంటర్ హెడ్ రవికుమార్, డాక్టర్ ప్రణీత్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా సన్నిధిలో వార్షికోత్సవ వేడుకలు



**సంగం జూన్ 20 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని సాయిబాబా సన్నిధిలో 4 వవార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు,పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో హోమం నిర్వహించారు. పూర్ణాహుతి చేశారు.స్వామి వారికి పూలాంగిసేవ కార్యక్రమాన్ని వేడుక నిర్వహించా రు.అత్యంత భక్తి శ్రద్దలతో కుంబాభిషేకం చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా గ్రామ సర్పంచ్ వైసిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యులు,గ్రామ ప్రజలు వ్యహారించారు.ఆలయం సాయినామా సంకీర్తనలతో మారుమోగింది.



## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన వింజమూరు ప్రముఖులు



**వింజమూరు, జూన్20ప్రభాతవార్త:** వింజమూరు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడును ఎస్.ఎల్.ఎస్.పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు గాలి నరసపనాయుడు , కెజిఆర్‌వి‌ఎస్ చారిటబుల్‌ట్రస్ట్ నిర్వాహక సభ్యులు కొండా వెంకటప్రసాద్‌లు కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలో రైతులు నిల్వ ఉన్న పొగాకు కొనుగోలుకు అధికారులు చర్యలు తీసుకునేలా సహాయం చేయాలన్నారు. పలు సమస్యలను వెంకయ్యానాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. ఈకార్యక్రమంలో కొండా శ్రీనివాసులు , హైకోర్టు న్యాయవాది గాలి రామానాయుడు , కెవిఎస్‌బాబు , ఎ.శ్రీనివాసులు, మల్లిఖార్జునరావ్, రామ్మోహన్‌రావ్‌లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో విశ్వసాయి విద్యార్థిని ప్రతిభ



**నెల్లూరు, జూన్20 ప్రభాతవార్త-విద్య** ఇటీవల నేపాల్ దేశంలో జరిగిన 9వ ఎవరెస్ట్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్-2023లో నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్ లోగల విశ్వసాయి డాక్టర్ ఎస్‌ఆర్‌కె విద్యార్థిని గుణిష్క జయకేతనం ఎగురవేసి రజతపతకం సాధించింది. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థినికి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలల డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతు తమ విద్యార్థి నేపాల్ దేశంలోని కాట్మాండులో నేపాలిష్టు కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే ఛాంపియన్ షిప్‌లో మనదేశం తరపున ప్రాతినిధ్యం వహించి పతకాన్ని సాధించటం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో విద్యార్థిని దేశం తరపున మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రఘురామ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కావలిలో బిజెపి బహిరంగ సభ

**కావలి, జూన్ 20 ప్రభాతవార్త** కావలి పట్టణ విట్స్ కళాశాల పక్కన వున్న మున్సిపల్ మినీ స్టేడియంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు 9 ఏళ్ల మోడీ సేవా సుపరిపాలన పేదల సంక్షేమం మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభ జరుగుతుందని ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజులతో పాటు జాతీయ, రాష్ట్ర, జిల్లా బిజెపి నేతలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## వైఎస్ఆర్ నగర్‌లో శాశ్వత ప్రాతిపధికన సమస్యలను పరిష్కరించాలి



**నెల్లూరు, జూన్20 ప్రభాతవార్త-విద్య** నగర శివారుప్రాంతమైన 30వ డివిజన్‌లో శాశ్వత ప్రాతిపదిక మౌళిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయ్యాలని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు. మంగళవారం ఆయన వైఎస్ఆర్ నగర్‌లో పర్యటించి స్థానికులతో చర్చించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న వైఎస్ఆర్ నగర్‌లో సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. గత మూడురోజులుగా తాము ఈ డివిజన్‌లలో పర్యటించి సమస్యలను కార్పొరేసన్ కమిషనర్, మేయర్‌లకు విన్నవించటం జరిగిందన్నారు. ఇచ్చిన ఫిద్యార్దుల ఫలితంగా నేడు కార్పొరేషన్ శానిటరీ సిబ్బంది ఈ ప్రాంతానికి విచ్చేసి చెత్తా చెదారాలను తొలగించటం మంచి పరిణామన్నారు. అయితే ఒక్కరోజు శుభ్రం చేసి సంతకాలు తీసుకునంత మాత్రాన ఈ ప్రాంతంలో సమస్యలు తీరవని, మౌళిక వసతులైన మంచినీరు,డ్రైనేజీల ఏర్పాటు, సిసి రోడ్ల నిర్మాణం, వీధి లైట్లు వంటి సదుపాయాలను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ట్యాంకర్ల ద్వారా అందించే మంచినీరు 10రోజులకు ఒ మారు కూడా అందటం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రతిరోజు మంచినీరు అందించేలా చర్యలు తీసుకో వాలని కోరారు. అలాగే రేషన్ షాపులను తీసేసి, బండ్లను ఏర్పాటుచేసిన నాటినుండి బండ్లు తమ ప్రాం తానికి ఎప్పుడు వస్తాయో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, 30వ డివిజన్ ఇన్‌చార్జ్ కరీం, నగర కార్యదర్శికృష్ణవేణి, రూరల్ నాయకులు శ్రీను, ఖలీల్, షాజహాన్, వర్షన్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచేలా యువగళాన్ని విజయవంతం చేయాలి



**నెల్లూరు జూన్ 20, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను రాష్ట్రంలో ఎక్కడా జరగనట్లు చరిత్రలో నిలిచిపోయేలా నగరంలో జరిపి విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో కోటం రెడ్డి.శ్రీనివాసులురెడ్డి 1, 2, 3, 4 క్లస్టర్‌ల ఇన్‌చార్జ్‌లు, నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనేత లోకేష్‌కు ఘనస్వాగతం పలకాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు.బాలాజీ, నగర అధ్యక్షుడు మామిడాల.మధు, పొత్తూరు.శైలజ, ఇక్బాల్, డివిజన్ అధ్యక్షులు, వార్డ్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన వైసిపి నేతపై కాల్‌మనీ కేసు నమోదు చేయాలి



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ఒంటరి మహిళపై పైశాచికంగా, అమానుషంగా దాడి చేసిన వైసిపి నేత దర్శిగుంట మహేంద్రపై కాల్‌మనీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ, వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. దాడి గాయపడ్డ చిరువ్యాపారి పార్వతిని మంగళవారం ఈ నేతలు వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. జరిగిన సంఘటనపై బాధితురాలి నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, సిపిఐయంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్, సిపియం పట్టణ ప్రధాన కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నేత కె.నరసింహులు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నేత టి.మహేష్, సిఐటియు నేత కృష్ణ, తదితరులు మాట్లాడారు. నిజాం కాలం నాటి రజాకారుల దురాగతాలను కావలి వైసిపి నాయకులు సాగిస్తున్నారని దుయ్యబట్టారు. కావలిలో దుశ్శాసన పర్వాన్ని తలపించేలా ఒక ఒంటరి మహిళపై పైశాచికంగా దాడి చేసి వివస్త్రను చేసి రోడ్డు వెంట పరిగెత్తిస్తూ దాడి చేసిన వైసిపి నేత మహేంద్రను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. వైసిపి కీచకుల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలను పరామర్శించి అండగా వుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దాడికి పాల్పడిన వైసిపి నాయకుడు మహేంద్ర చేస్తున్న వడ్డీ వ్యాపారాలపై, స్థలాలు ఆక్రమించి షాపులకు అద్దెలకు ఇస్తున్న వాటిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కావలి పట్టణంలో దాదాపు 3 వేల 500 మంది చిరువ్యాపారుల నుండి అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ మున్సిపాల్టీకి నామమాత్రంగా చెల్లిస్తున్నారన్నారు. ఇలా అక్రమంగా, దౌర్జన్యంగా ప్రజల ముక్కుపిండి వసూలు చేసిన డబ్బులు ముసునూరు గడికి పంపుతున్నారని తెలిపారు. కావలిలో వైసిపి చోటా నాయకుల చర్యలు పూర్వం నిజాం కాలం నాటి రజాకారుల దురాగతాలను గుర్తు చేస్తున్నాయన్నారు. సహజ వనరులను దోపిడీ చేసి వేల కోట్లు నిజాం దొర గడికి తరలించిన చందంగా నేడు ముసునూరు గడికి పంపుతున్నారన్నారు. నాడు నిజాంకు ఒక రజాకారుడు వుంటే నేడు ముసునూరు దొరకు పదుల సంఖ్యలో రజాకారులు వున్నారన్నారు. వారు సహజ వనరులను కొల్లగొట్టి అడ్డు వచ్చిన వారిపై అక్రమ కేసులు పెడుతూ దాడులు చేస్తూ అధిక వడ్డీలతో ప్రజలను దోపిడీ చేస్తూ ముసునూరు గడికి వేలాది కోట్ల రూపాయలు చేరవేస్తున్నారన్నారు. కావలి ప్రాంతంలో సహజ వనరులను దోపిడీ చేస్తున్న అధికార పార్టీ,కావలి ఎమ్మెల్యే నుండి, ఆ ఎమ్మెల్యే అండతో రెచ్చిపోయి ప్రజలపై వైసిపి చోటా నాయకులు చేస్తున్న అఘాయిత్యాల నుండి కావలిని రక్షించుకునేందుకు ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. కావలి పోలీసులు ప్రలోబాలకు లొంగి మీనమేషాలు లెక్కపెట్టకుండా ఈ మహిళపై దాడి చేసిన వైసిపి నేతపై కాల్‌మనీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## మానిఫెస్టోను చూసి ప్రజలు ఓటేసే స్థాయికి తెచ్చారు



**ఆత్మకూరు, జూన్20ప్రభాతవార్త:** గత ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రకటించిన మానిఫెస్టోను ప్రజలు సైతం మర్చిపోయే విధంగా పాలన సాగించారని , ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీలన్ని మానిఫెస్టోలో పెట్టి అన్ని అమలు చేసి ప్రనజలకు మానిఫెస్టోపై మరోసారి నమ్మకం కలిగించారని రానున్న ఎన్నికల్లో మానిఫెస్టోను చూసి ప్రజలు ఓటేసే స్థాయికి తెచ్చారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం కరటంపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి ప్రజా ప్రతినిధులు , అధికారులు , నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా , మౌళిక వసతుల పరంగా సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో ఆత్మకూరును ముందుకు తీసుకెళ్తామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో నిరుద్యోగులను సైతం గుర్తించామని వారందరికోసం జాబ్‌మేళాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతకు ముందు కరటంపాడు మాజీ ఎంపిటిసి సభ్యులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గార్లపాటి ఎమ్మెల్యే మేకపాటిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ వైసిపి కన్వీనర్ జితేంద్రనాగ్‌రెడ్డి, రూరల్ జెజిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి , వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు చేస్తే ఉపేక్షించం



**నెల్లూరు, జూన్20 ప్రభాతవార్త-విద్య** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని నెల్లూరుజిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పేర్ల సీతారామారావు హెచ్చరించారు. మంగళవారం నగరంలోని స్థానిక పాండురంగ అన్నదాన సమాజంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్యవైశ్య మహాసభలోతాను కూడా సభ్యుడినేనని, సభ్యుల అందరి ఆమోదంతోనే ఏపని చేసినా, ఏ నిర్ణయం చేసినా అధ్యక్షులు చేయాల్సి ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితుల్లో కొంతమంది ముక్కాల ద్వారకానాద్‌ను వ్యక్తిగతంగా టార్కెట్ చేస్తూ అసత్య, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు.ఆ ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి అస్యత ఆరోపణలు చేస్తున్నవారు ఇకనైనా బుద్ది తెచుకుని మంచిగా మసలుకోవాలని లేకుంటే ఆర్యవైశ్యులు అందరూ వారిని బహిష్కంచాల్సి వస్తుందన్నారు. అమ్మవారి ఆలయ నిర్మాణం పై రాద్ధాంతం చేసి రోడ్డుకెక్కాల్సిన అసవరం లేదని, అందరూ బాగస్వాములుగా కలిసి ఏర్పాటుచేసుకున్న ఆలయాని అప్రదిష్టపాలు చేయటం సరైన పద్దతి కాదన్నారు. అలాగే ద్వారకానాద్ కూడా చెప్పన సమయానికి ఆర్యవైశ్యభవన్ నిర్మాణాన్ని పూర్తిచేసుకుని తమ నిజాయితీని నిరూపించుకోవటం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మహాసభ కార్యదర్శి శ్రీరామ్ సురేష్ మాట్లాడుతు కరోనా సమయంలో, వైద్య పరీక్షలకు, ఆనందయ్య మందు పంపిణీలో, పేద ఆర్యవైశ్యులను ఆదుకోవటంలో , ఆలయ నిర్మాణంలో ద్వారకానాద్ చేసిన సేవలు గర్వకారణమన్నారు. ప్రస్తుతం ద్వారకానాద్‌పై ఆరోపనణలు చేస్తున్న ఆర్యవైశ్యులు గతంలో ఏనాటూ మహాసభకు పోటీ చేసిన దాఖలాలు కూడా లేవన్నారు. ప్రస్తుతం ఆయనకు వస్తున్న ఆదరణచూసి ఓర్వలేకే ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. జిల్లాలో అనేకమంది ఆర్యవైశ్యులు కుటుంబాల్లో ద్వారకానాద్ వెలుగులు నింపారని స్పష్టంచేశారు. అమ్మవారి గుడిలెక్కలు అన్నీ సిద్దంగా ఉన్నాయని ఎవ్వరైనా ఎప్పుడైనా వచ్చి లెక్కలను చూడవచ్చన్నారు. ఇప్పటికైనా ఇటువంటి ఆరోపణలు ఆపకపోతే ఉపేక్షించ బోమన్నారు.ఈ కార్యక్రమంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం చైర్మన్ సుంకు మనోహర్, ప్రధానకార్యదర్శి అయితా రామచంద్రరావు, పాండురంగ అన్నదాన సమాజం అధ్యక్షులు మెంటా నరసిం హరావు, కార్యదర్శి వైభవ్ శ్రీనివాస్, హాస్టల్ చైర్మన్ వాయుగుండ్ల హజర్తత్, వాసవి సేవాదల్ అధ్యక్షులు సోల్లేటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మేడా కామేశ్వరరావు, శ్రీ సిద్ది విఘేశ్వర ఆలయ చైర్మన్ బయా ప్రసాద్, ఆర్యవైశ్యమహిళా విభాగం అధ్యక్షురాలు గుండ్లపల్లి పద్మప్రియ, ప్రధానకార్యదర్శి వాయుగుండ్ల సుప్రయ, కోశాధికారి చిన్ని పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేలా కృషి చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్20, ప్రభాతవార్త** మహిళల ఆర్థిక స్వావలంబనకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించేలా కృషిచేయాలని కలెక్టర్ హరినారాయణన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏరియా కోఆర్డినేటర్స్‌ను, ఏపిఎంలను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరినారాయణన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా గ్రామీణ మహిళల అభ్యున్నతికి అమలు చేస్తున్న కార్యక్రమాల అమలుతీరుపై సంబంధిత ఏరియా కోఆర్డినేటర్ ఎపిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా సమీక్షించారు.తొలుత జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా అమలుజరు గుతున్న స్వయం సహాయక సంఘాల పనితీరు,బ్యాంకులింకేజీ, జగనన్నతో డు,వైఎస్‌ఆర్‌బీ మా,వైయ స్‌ఆర్‌చేయూ త,స్త్రీనిధి, జగనన్న పాలవెల్లువ,రుణాల మంజూరు,ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కింద సంఘాల నిర్వహణ తదితర కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ప్రగతిపై పిడి సాంబశివారెడ్డి సవివరంగా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు లింకేజీ,వైయస్‌ఆర్ ఆసరా,చేయూత,జగనన్న జీవక్రాంతి,జగనన్న తోడు వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుంద న్నారు.పెండింగ్‌లో ఉన్న బుక్‌కీపింగ్ ప్రక్రియ నూటికి నూరుశాతం ఈ నెల 25నాటికి పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కొన్ని మండలాల్లో స్వయం సహాయక సంఘాల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.స్త్రీనిధి తీసుకున్న రుణాలకు సంబంధించి రుణాల రికవరీ శాతం తక్కువగా వుందని,2022-23 సంవత్సరంలో 45శాతం మాత్రమే వుందని,రికవరీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్,ఏపీఎంలను ఆదేశించారు.ప్రతి మండలంలో 25మంది వంతున గుర్తించాలని,ఈ ప్రక్రియ ఈ నెల 30వ తేదీ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం వైయస్‌ఆర్ ఆసరా,చేయూత,జగనన్నతోడు వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని,క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న ప్రతి లబ్ధి దారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషిచేయాలన్నారు.నిర్దేశించిన లక్ష్యం మేరకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని వైయస్‌ఆర్ భీమా పథకంలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ నుండి డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపులలో దివ్యాంగులకు కేటాయింపు ఇవ్వాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్20, ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్‌కు సంబంధించిన మున్సిపల్ షాపులలో దివ్యాంగులకు గత కొన్ని సంవత్సరాల నుండి షాపులను కేటాయించలేదని,నేటి నుండి మున్సిపల్ షాపులను కేటాయించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్.కాలేషా ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటి కమిషనర్ చెన్నుడుకు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఇవ్వని ఆధారాలతో సహా డిప్యూటి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి వెంటనే చ్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారని తెలిపారు.దివ్యాంగులకు రిజర్వేషన్ల ప్రకారం వినతిపత్రంలో ఉన్న ఏరియాలలో షాపుల వివరాలను చెప్పటం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి నెల్లూరు కార్యదర్శి సయ్యద్ యస్ధాన్‌భాషా,కార్యవర్గ సభ్యులు మహమ్మద్,రాజేష్ తదితరులు కాలిశారు.

## కలువాయి ఎంఇఒగా శేషగిరిరావు

**కలువాయి జూన్ 20 ప్రభాతవార్త** కలువాయి మండల విద్యాశాఖాధికారి-2గా గుడిగుంట శేషగిరిరావు బాధ్యతలు స్వీకరించారు. కలువాయి మండలంలోని వెరిబొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగాపనిచేస్తున్న ఆయన కౌన్సిలింగ్‌లో కలువాయి మండల రెండోవ ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంఇఒ బాలకృష్ణయ్య సిఆర్‌పిలు ఆయనకు అభినందనలు తెలిపారు. అదే విధంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు ఏపిపిఎస్ మండలశాఖ సభ్యులు అభినందనలు తెలిపారు. విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు విద్యార్థులు అందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నూరు శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధించాలని శేషగిరిరావు తెలిపారు. విద్యార్థులను ఉత్తమమైన విద్యను అందించి ప్రతిభావంతులుగా మండల స్థాయిలో గుర్తింపు తీసుకొని రావాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల ఎపిటిఎఫ్ ప్రధానకార్యదర్శి జి.వి మురళీకృష్ణా,ఎన్ నాగరాజు,టిపి నరసింహులు,ఎన్ శ్రీనివాసులు,జి.వి రమణయ్య,జి నందకిషోర్,కె దిలీప్,ఎన్ రాజయ్య,ఎస్‌కె రఫీ,జి .శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ



గుడ్లూరు, జూన్20, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుడ్లూరు మండలశాఖ ఆధ్వర్యంలో సాలి సూర్యనారాయణ అధ్యక్షతన కామ్రేడ్ బత్తల నాగేశ్వరరావు సంస్మరణ సభ నేడు గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథక సభ్యుడిగా నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు 1,50,000రూ సంఘీభావనిధిని మండలశాఖ ద్వారా వారి కుటుంబసభ్యులకు అందజేశారు.వారి కుటుంబసభ్యులకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బత్తులవెంకటేశ్వర్లు,యుటిఎఫ్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు, తిరుపతిస్వామి,మాల్యాద్రి,కృష్ణకుమార్ ,మధుసూధన్‌రావు,శ్రీనివాస్‌రెడ్డి,ప్రసన్న,కుమారస్వామి,రమేష్ బాబు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై నాగేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించారు.